విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా/పోస్టుద్వారా	
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32	35-00
సంవత్సరమునకు		70-00

ఆదివారంతో సహా 18 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

సంపుటి 24 సంచిక 20 | విజయవాడ 25-4-74 గురువారం | 4 పేజీలు 18 పైసలు

సిమెంట్ పంపిణీ అధికారం

విశాఖపట్నం, ఏప్రిల్ 24

వినిమయదారులకు సిమెంట్ కేటాయింపులకు సంబంధించిన పూర్తి అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించినదని పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ పి. యస్. కృష్ణన్ యిక్కడ పత్రికలవారికి తెలియచేశారు.

జాతీయ విత్తనాల కార్పొరేషన్ వ్యవహారాలపై దర్యాప్తు కమిటీ

రాజ్యసభలో వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ షింథే వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

కలకత్తాలోని జాతీయ విత్తనాలకార్పొరేషన్ విత్తనాలకు ఉద్దేశించిన గోధుమలను గౌహతిలోని పిండిమిల్లుకు అమ్మివేసిందన్న ఆరోపణపై కేంద్రం దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేసిందని వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ షింథే నేడు రాజ్యసభలో వెల్లడించారు.

ఆ ఆరోపణకు సంబంధించి పలువురు సభ్యులు ఆందోళన పూర్వకంగా అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

మరో సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ ఆస్సాంలో ఎంపికైన 150 క్వింటాళ్ళ గోధుమ విత్తనాలను కేటాయించామన్నారు.

150 క్వింటాళ్ళ విత్తనాలు ఏ ఏ డీలర్ల పేరిట ఎంతెంత మొత్తం కేటాయించిందీ వివరాలు తెలుసుకుంటున్నామన్నారు.

జాతీయ విత్తనాల కార్పొరేషన్‌లో అవకతవకలు, క్రమశిక్షణారాహిత్యం అరికట్టవలసిన పెత్తరిల్లుతున్నదని పలువురు సభ్యులు విమర్శించారు.

కార్పొరేషన్‌లో క్రమశిక్షణాలోపంవున్న విషయం నిజమేనని మంత్రి షింథే అంగీకరించారు.

విత్తనాల కార్పొరేషన్‌లో అరాజకత్వం ఆపాదిస్తూ పుస్తకం ఆవిష్కరించినవి అక్కడి మూల కీచులాటలవల్ల కార్పొరేషన్ పని స్తంభించిపోయిందని శ్రీ చంద్రశేఖర్ విమర్శించారు.

భూపేష్ విమర్శ

విత్తనాల కార్పొరేషన్ బంగ్లాదేశ్‌కు కుళ్ళిపోయిన బంగాళాదుంప విత్తనాలు ఎగుమతిచేసి విదేశాల్లో భారతదేశ ఎదువు ప్రతిష్ఠను మంట గలిపిందని కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా విమర్శించారు.

ఆ విషయంపై కూడా దర్యాప్తు జరిపించామని మంత్రి చెప్పారు.

కలకత్తాలోని విత్తనాల కార్పొరేషన్‌పై దర్యాప్తు ముగియగానే వివరాలందచేస్తానని సభకు హామీ ఇచ్చారు.

విదేశాలనుండి గోధుమ దిగుమతి

రాజ్యసభలో షింథే వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

భారతదేశం ప్రస్తుతం ఆస్ట్రేలియా, కెనడా, అమెరికాలనుండి కొంత మేరకు గోధుమలను కొనుగోలు చేస్తున్నదని ఆహార శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. షింథే నేడు రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ ఓ. పి. త్యాగి ప్రశ్నకు ఆయన సమాధానంచెబుతూ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఏ మేరకు గోధుమను దిగుమతి చేసుకుంటున్నదీ తెలియజేయటం సందిగ్ధకాదని అన్నారు.

ఇటీవల ఆస్ట్రేలియాలో వర్షాల సంక్షోభంగా గోధుమల దిగుమతికి సంప్రదించి కేంద్ర కార్యక్రమం చేసుకోవలసిన అవసరాలను పరిశీలించామని అన్నారు.

ఢిల్లీలో నెవిన్ చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

బర్మా ప్రధానమంత్రి జనరల్ నెవిన్ రెండ్రోజుల పాక్షిక ఆర్థిక సంబంధాలపై కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, జలవిద్యుత్ శాఖమంత్రి శ్రీ కె.సి. పంత్, వాణిజ్యశాఖమంత్రి శ్రీ డి. పి. ధర్‌లతో పర్యాయంలో రాష్ట్రపతి భవన్‌లో నేడు విడివిడిగా చర్చలు జరిపారు.

శ్రీ ఎంతో మొదట నెవిన్‌ను కలుసుకొని బర్మాలో వ్యవసాయ పరిస్థితిని గురించి 20 నిమిషాలపాటు చర్చించారు.

ఇదీ లోకం



మంత్రివర్గ విస్తరణ బాధ్యత గవర్నరుకు అప్పగింత

పాట్నా, ఏప్రిల్ 24

మరికొందరు అసమ్మతి వర్గీయులను చేర్చుకోవటంద్వారా బీహార్ మంత్రివర్గాన్ని విస్తరించవలసిన విషయాన్ని కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నిర్ణయానికి వదలివేసింది.

ఢిల్లీ నుండి నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చిన శ్రీ గఫూర్ విమానాశ్రయంలో పత్రికల వారికి పై విషయం తెలియచేశారు.

పార్టీలో ఐక్యతను పరిపుష్టంచేందుకు కృషి చేయవలసిందిగా కేంద్ర నాయకత్వం తనను కోరిందని ఆయన చెప్పారు.

ఈ వంకతో ఎవరు ఇబ్బందిని ప్రశ్నించగా, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకర్ దయాళ్ శర్మ, రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్‌లతో తాను చర్చలు జరిపానని ఆయన అన్నారు.

రక్షణమే మంత్రివర్గాన్ని విస్తరించే అవకాశాన్ని గురించి ప్రస్తావించగా, యిది కొన్నిరోజుల వ్యవధిలోనే నిర్ణయించే విషయం కాదన్నారు.

ఆదివారం ఢిల్లీనుండి తిరిగివచ్చిన అసమ్మతివర్గీయులకు చెందిన కాసనసభ్యులు శ్రీ జయనారాయణ్, ఉభయసభ్యులైనా ఉమ్మడి వైఖరి అవలంబిస్తేనే ఐక్యత సాధ్యపడుతుందన్నారు.

అసమ్మతి వర్గీయులకు చెందిన శ్రీరాజు అలన్ సింగ్‌యాదవ్, శ్రీ నాగేంద్ర ఝా, శ్రీ రామేశ్వర్ ప్రసాద్ సింగ్ లు ఇంకా ఢిల్లీలోనే వున్నారు.

మంత్రివర్గంలో చేరేందుకు సురేష్ కుమార్ తిరస్కృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

బీహార్‌లో పునర్వ్యవస్థీకరించబడిన మంత్రివర్గంలో చేరటానికి రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ కుమారుడు శ్రీ సురేష్ కుమార్ నేడు తిరస్కరించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్‌కు ఆయన పై పేరున వ్రాసిన లేఖ వ్రాశారు. ప్రస్తుత పరిస్థితులలో మంత్రివర్గంలో చేరటంకంటే వెలుపలవుండి కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రజానీకానికి సమర్థవంతంగా సేవ చేయగలనని భావిస్తున్నట్లు లేఖలో తెలిపారు.

ముందుగా తనకు తెలియచేయకుండా ఏప్రిల్ 18న ఆకస్మాత్తుగా మంత్రివర్గ సభ్యులలో ఒకరిగా తన పేరును ప్రకటించటం పట్ల శ్రీ సురేష్‌కుమార్ ఆశ్చర్యాన్ని వెల్లడించాడు.

ఏప్రిల్ 22వ తేదీన 11 గంటలకు ప్రమాణ స్వీకారానికి రాజభవనకు రావలసిందిగా రాష్ట్ర గవర్నర్ కార్యదర్శినుండి తనకు ఏప్రిల్ 20 తేదీ మాత్రమే లేఖ అందిందని చెప్పాడు

ముఖ్యమంత్రి శ్రీ గఫూర్ ఎలుచూడు విజ్ఞప్తి చేసినప్పటికి శ్రీ సురేష్‌కుమార్ మంత్రివర్గంలో చేరటానికి తిరస్కరించటాన్నిబట్టిచూస్తే మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణపట్ల శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు వ్యక్తిగత అగ్రహం తగ్గలేదనే భావించవలసివుంటుంది.

విజయవాడలో

నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత. 104.4 ఫారన్‌హైట్ డిగ్రీలు.

శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తి

వ్యవసాయ కార్మిక మహాసభ విజయానికై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

మే 3,4,5 తేదీలలో ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలి పట్టణంలో జరగనున్న అఖిలభారత వ్యవసాయకార్మిక మహాసభను జయప్రదం చేయడానికి తీవ్ర కృషి చేయాలని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పంద్ర రాజేశ్వరరావు నేడొక ప్రకటనలో పార్టీ శాఖలన్నిటికీ విజ్ఞప్తి చేశారు.

మహాసభకు సాధ్యమైనంత ఎక్కువమంది ప్రతినిధులు హాజరు కావడానికి, మహాసభ ప్రాముఖ్యతను వివరించడానికి పార్టీ శాఖలన్నీ కృషి చేయాలని అయనకోరారు.

ఇటీవల కేరళ అసెంబ్లీ ఆమోదించిన భూమి అడుగు పరిధుల్లో అన్ని రాష్ట్రాల్లోనూ వ్యవసాయ కార్మికుల వేతనాలు హెచ్చింపబడాలని, సమగ్ర మైన కనీస వేతనాలు రూపొందించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జరగబోయే మహోద్యమానికి ఈ మహాసభ ప్రభావం వన్నాహం అని శ్రీ రాజేశ్వరరావు ఉద్ఘాటించారు.

ఆస్ట్రియా అధ్యక్షుని మృతి

వియన్నా, ఏప్రిల్ 24

ఆస్ట్రియా అధ్యక్షుడు ఫ్రాన్స్ జోనాస్ నేడిక్కడ మరణించారు. ఆయన వయసు 71.

ఆయన 1965 లోనూ 1971 లోనూ ఆస్ట్రియా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.

ప్రస్తుతం ఐ. రా. స. ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న కర్ట్‌వాల్డీమ్ 1971 లో ఆయనతో అధ్యక్షపదవికి పోటీచేసి ఓడిపోయారు.

ఆస్ట్రియా రాజ్యాంగం మేరకు వెంటనే అధ్యక్షపదవికి ఎన్నికలు జరగవలసి వుంది.

పంజాబ్‌లో విద్యుత్ ఉద్యోగుల సమ్మె

9 వ రోజుకు చేరిక

చండీఘర్, ఏప్రిల్ 24

పంజాబ్‌లో విద్యుత్ ఉద్యోగులసమ్మె నేడు 9వ రోజుకు ప్రవేశించింది. పలితంగా పంగ్రూ, హరీకూపూర్, కపుర్తలాజిల్లాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

సమ్మె చేస్తున్న ఉద్యోగులకో తర్వలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని పంజాబ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కేవర్‌సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అత్యవసర నిధి ఏర్పాటు ప్రతిపాదన

ఐ. రా. స. సభ్య దేశాలు సుముఖంగా వున్నాయని శ్రీ స్వరణ్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

మూడేళ్ల పెరిగిన కారణంగా వర్తమాన దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అత్యవసర నిధి ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపట్ల బహుశా సభ్య దేశాలు సుముఖత వ్యక్తం చేశాయని విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ నేడిక్కడ తెలిపారు.

బహుశా జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో పాల్గొని ఆయన నేడే స్వదేశం తిరిగి వచ్చారు.

మూడవ ఉత్పత్తిచేసే కొన్ని ధనిక దేశాలు ఆ ప్రతిపాదనను వ్యతిరేకించినమాట వాస్తవమే అయినా, మొత్తంమీద ఐ.రా.స. లో ఆ ప్రతిపాదనపట్ల ఏకాభిప్రాయం వ్యక్తమైందని ఆయన ఢిల్లీ విమానాశ్రయంలో విలేకరులతో అన్నారు.

భారతదేశం కూడా ఆ ప్రతిపాదనపట్ల సుముఖత వ్యక్తంచేస్తుందని తెలిపారు.

ఐ.రా.స. నాయకత్వాన అన్నివనరులూ సరిపడ్డారం కావన్న విషయాన్ని అన్ని దేశాలు గుర్తించాయని, అయితే వర్తమాన దేశాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కృతికి కొన్ని సాధారణ సూత్రాలను అవలంబించడానికి, కార్యాచరణను రూపొందించడానికి ఐ.రా.స. ప్రేరక ఉపకరిస్తుందన్న విషయంపట్ల అన్ని దేశాలూ ఏకీభావం వ్యక్తం చేశాయని శ్రీ సింగ్ అన్నారు.

ప్రపంచ ఆర్థిక పరిస్థితిపై ఇంత విపులంగా ఐ.రా.స జనరల్ అసెంబ్లీ చర్చించడం బహుశా మొదటిసారి అని వ్యాఖ్యానించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను సంస్కరించడానికి ఏవో కొన్ని నిర్ణయాలు తీసుకోక తప్పదన్న అవగాహనకు ప్రపంచ దేశాలు వచ్చాయన్నారు.

త్వరలో బంగాదేశ్‌కు ఐ. రా. స. సభ్యత్వం

వచ్చే జనరల్ అసెంబ్లీ సమావేశం సందర్భంగా బంగ్లాదేశ్‌కు ఐ. రా. స. సభ్యత్వం లభించవచ్చునని శ్రీ స్వరణ్‌సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు

ఢిల్లీ త్రైపాక్షిక ఒప్పందం మూలంగా ఐ.రా.స.లో బంగ్లాదేశ్ ప్రవేశానికి అవరోధాలు తొలగిపోయాయని, త్రైపాక్షిక సమావేశాన్ని యీనెల్ చివరిలో తిరిగి వచ్చిన శ్రీస్వరణ్ సింగ్ అన్నారు.

కొన్ని కారణాలవల్ల ఐ.రా.స. ప్రత్యేక సమావేశం రాజకీయ సమస్యలను చర్చించదని మాత్రం నిజమే అయినా త్రైపాక్షిక ఒప్పందాన్ని మొత్తానికి అన్నిదేశాలు హర్షించాయన్నారు.

నిరవధిక సమ్మెకు హరియానా విద్యుత్ ఉద్యోగుల నిర్ణయం

చండీఘర్, ఏప్రిల్ 24

నేటి అర్ధరాత్రి నుండి నిరవధిక సమ్మె ప్రారంభించాలని హరియానా రాష్ట్ర విద్యుత్ బోర్డు ఉద్యోగుల యూనియన్ తన యూనిట్లన్నింటికి ఆదేశించింది

ఉద్యోగుల సమ్మె పట్ల వ్యతిరేకమైన దిగా ప్రకటించాలని రాష్ట్ర విద్యుత్‌బోర్డు నిర్ణయించింది.

రాజ్యసభ ఉపాధ్యక్ష పదవి

ప్రతిపక్షాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

ప్రతిపక్షానికి చెందిన వ్యక్తిని రాజ్యసభ ఉపాధ్యక్షునిగా నియమించాలని కొన్ని ప్రతిపక్ష పార్టీలు నేడిక్కడ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశాయి.

రాజ్యసభ ఉపాధ్యక్షుని ఎన్నిక ఈనెల 28 వ తేదీ జరుగుతుంది. నామినేషన్ల దాఖలుకు రేపు చివరిరోజు.

శ్రీ గౌరి మురహరి రాజ్యసభ సభ్యత్వ పదవీకాలం ఈ నెల 2 వ తేదీతో ముగియటంతో ఈ ఎన్నిక అవసరమైంది. శ్రీ మురహరి కాంగ్రెస్ అభ్యర్థిగా తిరిగి రాజ్యసభకు ఎన్నికైన విషయం పాఠకులకు తెలిసిందే. ఉపాధ్యక్ష పదవికి శ్రీ మురహరి పేరును కాంగ్రెస్ తిరిగి ప్రతిపాదించవచ్చునని

డి. యం. కె, జనసంఘ్, సిండికేట్, స్వతంత్ర, సి. కె. డి. యస్. యస్. పి, మార్క్సిస్టు, సోషలిస్టు, ముస్లిమ్‌లీగ్‌కు చెందిన నాయకులు పై ప్రకటనపై సంతకాలు చేశారు.

గతంలో శ్రీ మురహరిని ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నప్పుడు ఆయన ప్రతిపక్షంలో వున్నారు ఏకగ్రీవంగా ఈ ఎన్నిక జరిగేట్లు చూసేందుకుగాను ప్రతిపక్షాలతో ప్రభుత్వం చర్చలు జరపాలి అని వారు ఆ ప్రకటనలో కోరారు.

భారత, ఈజిప్టులకు అమెరికా సాయం?

వాషింగ్టన్, ఏప్రిల్ 23

విదేశ సహాయ కార్యక్రమాల క్రింద భారత, ఈజిప్టులకు సహాయం అందచేయడానికి ఉద్దేశించిన తీర్మానాన్ని అమోదించవలసిందిగా అమెరికా అధ్యక్షుడు నిక్సన్ చేసిన పార్లమెంటును కోరుతారని తెలుస్తున్నది.

ఆ రెండు దేశాలకు ఎంత సహాయం అందచేసేది అధికారులు చెప్పలేదు.

రామన్నపేట నియోజకవర్గంలో

కాంగ్రెసు అభ్యర్థికి మద్దతుగా అధికార దుర్వినియోగం

(మా ప్రత్యేక విలేకరి)

రామన్నపేట, ఏప్రిల్ 24

రామన్నపేట నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి, కాంగ్రెసు అభ్యర్థి మరో ఇండిపెండెంటు అభ్యర్థి పోటీ చేస్తున్నారు. ప్రధానమైన పోటీ కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెసుపార్టీ అభ్యర్థుల మధ్యనే వుంది. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని మార్క్సిస్టుపార్టీ బలపరుస్తున్నది.

ఈ నెల 22 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు యీ నియోజకవర్గంలో పర్యటించారు. రామన్నపేటలోను, మోత్కూరులోను జరిగిన రెండు ఎన్నికల సభలలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రాక సందర్భంగా పెద్ద మొత్తంలో అధికార దుర్వినియోగం జరిగింది నల్గొండ ఆర్. టి. వో. జిల్లాలో 25 లారీలను, 15 జీపులను పోలుచేసి రామన్నపేటలో జరిగిన ముఖ్యమంత్రి సభకు ప్రజలను చేరవేయటం జరిగింది. అదే విధంగా మోత్కూరు సభకు లారీలను పోగు చేయడానికి అధికార యంత్రాంగాన్ని వుపయోగించినట్లు వార్తలు వచ్చాయి నల్గొండ ఆర్.టి.ఓ. ఒక నిష్పక్షపాతి అధికారి కాకుండ కాంగ్రెసు సభలను జయప్రదం చేసే కార్యకర్తగా పని చేయడం దురదృష్టకరం. కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల కార్యక్రమంలో పాల్గొన్న కొందరు కార్యకర్తలపై తప్పుడు కేసులను బనాయించడానికి పూనుకొన్న పుటనలు కూడా కొన్ని జరిగాయి.

రామన్నపేట ఎన్నికల సభలో సుమారు 3 వేల మంది కంటే యెక్కువగా ప్రజలు పాల్గొనలేదు. అంటే లారీలలో, జీపులలో చేరవేసిన ప్రజలే యిందులో ఎక్కువ సంఖ్యలో వున్నారు. ఎన్నికలలో అధికార యంత్రాంగాన్నంతా కాంగ్రెసుకు అనుకూలంగా వుపయోగించడం, యెన్నికలు నిష్పక్షపాతంగా, ప్రజాస్వామికంగా జరపడానికి అనుకూలంగా తయారైంది. ఈ విషయంలో చీఫ్ ఎలక్షన్ ఆఫీసరు తగు చర్యలు తీసుకొని యికముందైనా ప్రభుత్వ యంత్రాంగం అధికారపార్టీకి అనుకూలంగా పాల్గొనకుండా తక్షణమే చర్యలుతీసుకోవలసి వుంది.

ఇక రామన్నపేట సభలో ముఖ్యమంత్రి ఉపన్యాసం ధోరణి అయన పదవికిగాని వ్యక్తిగా ఆయనకుగాని, యే మాత్రం గౌరవం తెచ్చేదిగా లేదు అని ఆయన ఉపన్యాసం విన్నవారు అనేకమంది భావిస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీపై తీవ్రమైన నిందలు వేశారు. తద్వారా తప్పుమీద తప్పు చేస్తున్నారు.

ఈ నెల 22 వ తేదీన కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని బలపరుస్తున్న ప్రజారాశి యెదుట మాండా గాను, రాజకీయంగాను, పుస్తుత స్థాయిని వుంది.

నియోజకవర్గ ప్రజలు ఈ రెండు ప్రధాన అభ్యర్థుల వ్యక్తిత్వాన్ని గ్రహిస్తున్నారు. ఇది యెన్నికల పరిణామంపై తప్పక ప్రభావాన్ని ఎడవేస్తుందని సర్వత్రా వెల్లడి అవుతున్నది.

విశాలాంధ్ర

1974 ఏప్రిల్ 25 గురువారం

వెనుకబడిన ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధి

పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రాంతీయ అసమానతలు కొనసాగడం ఆ వ్యవస్థ సాధారణ లక్షణం. తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు మూటగట్టుకొనేందుకు అవసరమైన వసతుల్లున్న చోట్లకే పెట్టుబడులు ప్రవహిస్తుంటాయి. ప్రభుత్వం అవలంబిస్తున్న పెట్టుబడిదారీ అభివృద్ధి పంథా ఫలితంగా ఈ పరిణామం మన దేశంలో కొట్టొచ్చినట్లు కనబడుతూంది. చారిత్రక కారణాలవల్ల పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లోనే కొత్త పరిశ్రమలు కూడా నెలకొనడంవల్ల కేంద్రీకరణ అంతకంతకు ఎక్కువవుతూనే వుంది. వెనుకబడిన రాష్ట్రాల్లో పారిశ్రామికీకరణ కూడా అంతంత మాత్రంగానే వుంది. ఈ అసమానాభివృద్ధి, కేంద్రీకరణవల్ల రాష్ట్రాలమధ్య అంతరాలేకాక ఒక రాష్ట్రంలోనే వివిధ ప్రాంతాలమధ్య యిప్పటికే వున్న అసమానతలు తీవ్రతరమై ప్రాంతీయ ఘర్షణలకు, ఉద్యమాలకు దారి తీస్తున్నది. ఏదోఒక మోతాదులో ఈ సమస్య ప్రతి రాష్ట్రంలోనూ ఎప్పటికప్పుడు ఏదోఒక రూపంలో ఎదురవుతూనే వుంది.

ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు పరిశ్రమల వికేంద్రీకరణ అవసరమని ప్రభుత్వమూ, ప్రణాళికా సంఘమూ అధికారిక పత్రాల్లోనూ, ప్రకటనల్లోనూ, అనేకసార్లు పేర్కొనడం జరిగింది. ప్రభుత్వ రంగ పరిశ్రమల ఏర్పాటు విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కొంతలో కొంత యిటీవల ఈ వికేంద్రీకరణ సూత్రాన్ని పాటిస్తూనేవున్నా పారిశ్రామిక రంగంలో మన దేశంలో యిప్పటికీ ప్రముఖ స్థానంలోవున్న ప్రైవేటు రంగం మాత్రం 'గిట్టుబాటు' సూత్రమే గీటురాయిగా వ్యవహరిస్తున్నది. నాల్గవ ప్రణాళికలో ప్రాంతీయాభివృద్ధి ప్రయోజనాలను, అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యం యివ్వాలని స్పష్టంగా నిర్దేశించబడింది. అయినా బడా పరిశ్రమాధిపతులు, గుత్త పెట్టుబడిదార్లు ప్రణాళికా లక్ష్యాల్ని త్రోసి రాజని వ్యవహరిస్తుంటే ప్రభుత్వం వూరుకోవడమేగాదు, పైగా వారికి పాయపడే పద్ధతిలో పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాలను అమలు పరుస్తున్నది. వెనుకబడిన ప్రాంతాలకు గుత్త పెట్టుబడులను ఆకర్షించే పేరిట బడా పరిశ్రమాధిపతులకు లైసెన్సులు, అనుమతి పత్రాలను మంజూరు చేయడంలోనేమి, పెట్టుబడులు సమకూర్చడంలోనేమి, పన్నుల విషయంలోనేమి, ముడి సరుకుల సరఫరా, యంత్రాల దిగుమతులలోనేమి అనేక సౌకర్యాలు, రాయితీలు కలుగజేసే విధానం చేబట్టింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలకు ప్రత్యేక పన్నుల విషయంలో యిచ్చిన రాయితీలు కొనసాగించడం జరిగింది. కాని పెట్టుబడిదార్లను బుజ్జగించి వెనుకబడిన ప్రాంతాల పారిశ్రామికాభివృద్ధి లక్ష్యాన్ని సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొన్న చర్యలవలన ఆశించిన ఫలితాలు రాలేదన్న విషయం ప్రభుత్వ ప్రతినిధులు, శాఖలు చేస్తున్న ప్రకటనలనుబట్టే వెల్లడి అవుతున్నది.

1973 లో కేంద్ర ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు జారీచేసిన లైసెన్సుల్లో అధిక భాగం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకే దక్కింది. 596 లైసెన్సులలో 171 (29%) మహారాష్ట్రకే లభించాయి. గుజరాత్, తమిళనాడు, కర్నాటక, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్ తర్వాత వచ్చాయి. ఈ ఆరు రాష్ట్రాలకుకలిపి మొత్తం 72 శాతానికిపైగా కొత్త పరిశ్రమలకు లైసెన్సులు లభించాయంటే పరిస్థితి ఎలావుందో అర్థం చేసుకోవచ్చు. తమ లాభాలుతప్ప వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాలు కాని, జాతీయ ప్రయోజనాలుకాని పట్టని పెట్టుబడిదారీ వర్గాన్ని జోకొట్టే విధానాలకు స్వస్తిచెప్పి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాంతీయాభివృద్ధికి తోడ్పడే దర్శలు చేపట్టడం అవసరం.

రు.90వేలఆహార ధాన్యాలస్వాధీనం

నీడుగురి అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 23

రాష్ట్రంలో గత వారం నిషాకాలదాడుల వల్ల సు. 90 వేల విలువగల ఆహారధాన్యాలు పట్టుబడ్డాయి, నీడుగురు అరెస్టయ్యారు.

గుంటూరు, కృష్ణా, నెల్లూరు జిల్లాల్లో దాడుల సందర్భంగా 410 క్వింటాళ్ల బియ్యం, 127 క్వింటాళ్ళ జొన్న 10,704 లీటర్ల కిరోసిన్ స్వాధీనం చేయబడ్డాయి. తద్వారా ఆహార ధాన్యాలు కిరోసిన్ ఉండవని పిలవకం చేసిన నలుగురు నెల్లూరు కృష్ణాలలో తప్పనిసరిగా సిమెంట్ దాచిన ముగ్గురిని అరెస్టు చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో మొల్లపల్లి వద్ద నిన్న 12 బస్తాల బియ్యాన్ని కర్నూలుకు చేరవేస్తున్న మూడు బస్సును నిషేధాజ్ఞల స్వాధీనం చేసుకుంది. నలుగురినిఅరెస్టు చేసి కేసులు పెట్టింది.

అర్గనైజర్ పత్రికపై హక్కుల తీర్మానం

లోక్‌సభలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

ఢిల్లీ నుండి వెలువడే ఆర్గనైజర్ వారపత్రికపై నేడు లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యులు శ్రీ కె. పి. ఉన్నికృష్ణన్ సభ హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించారు.

వరి పాంచ్‌పదాయాల మేరకు తన్మతకా సంపాదకుని వ్యాఖ్యలు వచ్చిన అనంతరం ఈ తీర్మానంపై తన రూలింగ్ ఇవ్వగలనని స్పీకరు తెలిపారు.

ఈ పత్రిక ఏప్రిల్ 20 వ తేదీ సంచికలో ప్రచురించిన వార్త తనను, మరో యిద్దరు సభ్యులు శ్రీ కేశభూషణ్, శ్రీ వసంత్ సాథేలను ప్రతిష్టను భంగం కలిగించేదిగా వున్నదని శ్రీ ఉన్నికృష్ణన్ అన్నారు.

కమ్యూనిస్ట్, కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులకు జనసంఘ్ పథకం

సాక్ష్యాధారాలతో రాజ్యసభలో శ్రీ ఇంద్రదీప్‌సిన్హా వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

బీహార్‌లో కమ్యూనిస్టు, కాంగ్రెసు కార్యకర్తలపై దాడులు సాగించాలని జనసంఘ్ నాయకుడు తన మిత్రుడికి రాసిన లేఖ భాగాలు సాక్ష్యాలను హోంమంత్రికి అందజేయాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రదీప్ సిన్హాకు రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీమతి పూర్ణ బీ ముఖర్జీ నేడు తెలిపారు.

కమ్యూనిస్టు, కాంగ్రెసు కార్యకర్తలను "చుట్టుముట్టి ఘెరావో జరిపి, రాళ్ళుదుష్ట వాళ్ళకిచ్చి తరిమెట్టాలి" అని రాయబడిన ఆ లేఖ భాగాలను సభముందుంచేందుకు శ్రీ ఇంద్రదీప్‌సిన్హా, శ్రీ భూపేష్‌గుప్తా అంతకుముందు దుమ్మెత్తిపోశారు.

ఫొటోస్టాట్‌లో జనసంఘ్ నాయకుడి సంతకం లేదనీ, పైగా అది పత్రమైనదని రుజువయ్యేవరకూ సభకు సమర్పించరాదని శ్రీ షేఖావత్ (జన) అభ్యంతరం చెప్పారు.

ఆ ఫొటోను తాము అనుమతించలేదని ఉపాధ్యక్షులు తెలిపారు. అంతటే హింసాకాండను రెచ్చగొట్టే అంశాలు అందులో ఉన్నాయిగనక దాన్ని హోంమంత్రికి ఇవ్వాలని శ్రీమతి పూరబీముఖర్జీ తెలిపారు.

బీహార్ పరిస్థితిపై ప్రత్యేక చర్చ సందర్భంగా సభ్యులు అగ్రహావేశాలతో వాదించారు. తర్వాత ప్రారంభించిన శ్రీ రాజ్‌నారాయణ్ కమ్యూనిస్టుపార్టీపై తీవ్రంగా దాడి చేశారు. కొద్దిప్రక్షిప్తమైన శ్రీ భూపేష్‌గుప్తా ఆయనను అడ్డుకున్నారు.

పాట్నాలో 'పిక్టెట్' భవనాన్ని కమ్యూనిస్టులు, గవాస్కర్ గూండాలు తగలబెట్టారని రాజ్‌నారాయణ్ అన్నారు. ఇదంతా "నాన్సెన్స్" అని భూపేష్ సమాధానమిచ్చారు.

"మాకు దహనాలపై నమ్మకంలేదు. ప్రత్యక్ష కార్యాచరణను విశ్వసిస్తాం" అన్నారు. శాసనసభకు దాడికి వెళ్ళిన గుంపు రేడియో స్టేషన్‌కి విస్ఫోటంచాయన్నారు విద్యార్థి పరిషత్, నిండికేట్ యువజన కాంగ్రెస్, ఎస్. ఎస్ పి. ఆ ప్రదర్శన జరిపాయి మితవాద పార్టీలే ఈ దాడికి కారణమని కమ్యూనిస్టు సభ్యులు స్పష్టం చేశారు.

అధికధరలు, అత్యవసర సరకుల కొరత వల్ల రాష్ట్ర ప్రజల్లో అసంతృప్తి వుందని అందరూ అంగీకరించారు. అయితే తీవ్రస్థాయిలో అల్లర్లకు కారణాలపై వివాదం జరిగింది.

ప్రజలధరలను, అసంతృప్తినిమితవాద అభివృద్ధి నిరోధకపార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నాయనికమ్యూనిస్టు, కాంగ్రెస్‌నాయకులన్నారు, "ఒకే జబ్బుబంధం" (రైల్వే మంత్రి ఎల్. ఎన్. మిశ్రా జబ్బుబంధం) పాలనకు యత్నాలు, అవినీతి బీహారులో ఇబ్బందులకు మూల కారణమని రాజ్ నారాయణ్ తదితర మితవాద పార్టీల పక్షమన్నారు. రైల్వే మంత్రి మిశ్రా ఇక్కడివారు రూపాయిర్చిదుర్చిన దోపిడీ చేశారని రాజ్‌నారాయణ్ అన్నారు. బీహారు పరిస్థితిలో జయప్రకాష్ నారాయణ్ పోరాటంగా పాల్గొనడానికి, గుహూరి మంత్రివర్గం రాజీనామాచేసేవరకూ విద్యార్థుల ఆందోళన కొనసాగించాలని కోరారు.

రాజ్‌నారాయణ్ దుస్థితి

బీహార్ పరిస్థితి పెడగు పరిణతానికి రాజ్‌నారాయణ్ కనీసం ఒక్క విధ్వంసకర సూచన అయినా చేయలేదని శ్రీ డి. పి. సింగ్ (కాం) అన్నారు. తనరాజకీయ జీవితంలోని పైపల్యాలవల్ల అసంతృప్తి చెందిన రాజ్‌నారాయణ్ అధికారపార్టీపై అన్నీ నిందలేస్తున్నారని చూస్తున్నారన్నారు.

బీహార్ రాష్ట్రశాసనసభకు వెంటనే సమావేశమవాలని శ్రీ ఇంద్రదీప్ సిన్హా డిమాండ్ చేశారు. అసెంబ్లీ రద్దుకు సిఫారసు అప్పటి పరిస్థితిని పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతి పాలన తర్వాత ఎన్నికలు జరపడం సాధ్యమేనని ఆయన అన్నారు.

జయప్రకాష్‌కు గోరే ఆహ్వానం

శాసనసభరద్దు, ముఖ్యమంత్రి గుహూర్ రాజీనామా అనే డిమాండ్ కు తోడు ఆయనకు శ్రీ జయప్రకాష్ నారాయణ్ రాష్ట్రపతి పరిపాలన స్వీకరించాలనీ, రాష్ట్రంలో "శూన్యాన్ని" అలాగే వదిలిపెట్టరాదనీ శ్రీ ఎస్. ఎ. గోరే (సి. ఎస్. పి) అన్నారు.

రాష్ట్రంలో అనేకసార్లు కాల్పులుసాగించిన తరువాత అయన అధికార పార్టీని విమర్శించారు.

బీహార్‌ను పోలీసు రాజ్యంగా మార్చడమే గాక ప్రజల్ని అణచుకుతనివారిగా చేస్తున్న అధికార పార్టీని శ్రీ మనోరంజన్‌రాయ్ (మార్క్సిస్టు) విమర్శించారు.

జనసంఘ్ పాలిస్తున్న విధానాలను దేశం సహించబోదని శ్రీ నీలాంబరేశ్ (కాం) అన్నారు. బీహార్ దుస్థితికి మితవాదపార్టీలే కారణమని చెప్పారు.

హోం మంత్రి సమాధానం

కిష్టపరిస్థితిలోవున్న ప్రస్తుత అధిక రాజకీయ పరిస్థితికి పరిష్కారం కనుగొనేందుకు అధికారపార్టీ, ప్రతిపక్షాలు కనీసకార్యక్రమం ప్రాతిపదికగా సహకరించాలన్నారు.

నాలుగు గంటలపాటుజరిగిన చర్చకుపమాధానమిస్తూ పరస్పర నిందా రోపణలవల్ల ప్రయోజనం లేదన్నారు.

పాఠశాల విద్యార్థులను హింసాకాండకు రెచ్చగొడుతున్న పార్టీలు దేశానికెంతో నష్టం చేస్తున్నాయి. 1942 లోనూ ఆ తర్వాత స్వాతంత్ర్య పోరాటంలో విద్యార్థులు పాల్గొన్నారంటే అది విదేశీ సామ్రాజ్యవాద శక్తికి వ్యతిరేకంగా జరిగింది. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. ప్రజాతంత్ర పద్ధతు లున్నాయి అని చెప్పారు.

గాంధీజీ సూక్తులను రాజ్‌నారాయణ్ చెప్పాడ్ని ప్రస్తావిస్తూ గాంధీజీపోరాటంకు విన్నంగా వర్తించే వారికి ఆయన గురించి మాట్లాడే హక్కులేదన్నారు.

హామలతా జౌళిమిలు కార్మికుల విజయం

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, ఏప్రిల్ 23

రాష్ట్ర ప్రభుత్వము నియమించిన ఇన్క్వైరీ కమిటీ సిఫారసుల కనుగుణంగా పెద కాకానిలో గల హామలతా టెక్స్‌టైల్ మిల్లులో వేతనాల పెంపుదలపై నెలకొన్న సంక్షోభం, యజమానులు, కార్మిక సంఘం మధ్య కుదిరినది. 1973 డిశంబరు అయిదో ఈ మిల్లులో గంటకు పనివేతనం నెం 14 రు. 245/- నుండి రు. 270 లకు 1974 జనవరి ఒకటి నుండి యివ్వబడుతుగనూ, అనగా సదరు జీవన వ్యయ సూచికననుసరించి, 840 పాయింట్లకు మించిన ప్రతి పాయింటుకు నెడి స్తున్న 19 పైసలనుండి 22 పైసలకు పెంచుటకునూ, తర్వాత ప్రతి సంవత్సరము మరుగా పాయింటుకు ఒక పైన చొప్పున పెంచుతూ 4 సంవత్సరములు అనగా 1978 జనవరి ఒకటి నాటికి పాయింటుకు 26 పైసలు యివ్వబడునూ యీ ఒప్పందం చేసుకోబడినది.

ఈనాడున్న పరిమితమైన ప్రకారమే క్రింది విధముగా అయా సంవత్సరములలో వేతనములు పెరుగును . ఇవి కనువు భత్యంలో పెరుగును.

1974లో రు 18 నెలకు రు. 23/-పైగాను
1975 లో " " రు. 35/- లు "
1976 లో " " రు. 45/- లు "
1977 లో " " రు. 55/- లు "
1978 లో " " రు. 65/- లు "

వేతన కమిటీ సిఫారసుల ప్రకారము పెరగవలసిన వేతనములకు కనువుభత్యం లోనే జీవనవ్యయ సూచి కనుగుణంగా పాయింటు రేటు పెంచుటకు ఇచ్చిన అక్షరాలా అమలుజరపబడినది. నందిగ శేషయ్య, తదితర స్థానిక నమస్యలను మరోసారి సమీక్షిస్తే తర్వాతి నిర్ణయించు కోవలసిన ఈ ఒప్పందంలో పేర్కొనబడినది.

ఈ చర్చలలో యజమానుల తరపున యల్. యస్. పింటో (జనరల్ మేనేజరు) శ్రీ యం. కృష్ణారావు (మేనేజరు) శ్రీ యం. రామారావు (లేబర్ వెల్ ఫేర్ ఆఫీసరు) గారలున్నూ, కార్మికుల తరపున జనరల్ కార్యదర్శి శ్రీ వి. గంగాధరరావు. అధ్యక్షులు శ్రీయుతులు పేర్ బాబ్, విన్నకోటవీరయ్య, కె. వీరాంజనేయులు, పి. తిరుపతిరావు, కిరంగెట్టి అప్పలస్వామి, తిండ్ల మూడ (పేపయ్య, పెండెం హరినారాయణ మున్నగు వీరయ్య, యి. వి. బోమయాజులు, కె. వెంకట రెడ్డి పాల్గొన్నారు.

బీహార్‌లో మేం 3 కార్యాచరణ

వామపక్షపార్టీల నిర్ణయం

పాట్నా, ఏప్రిల్ 24

న్యూఢిల్లీలో ఏప్రిల్ 4, 5 తేదీలలో జరిగిన ఎనిమిది వామపక్ష పార్టీల సమావేశం యిచ్చిన పిలుపు మేరకు మే 3 వ తేదీన రాష్ట్ర వ్యాపితంగా అన్ని బ్లాకులు, పారిశ్రామిక కేంద్రాలలో శాంతియుతంగా ప్రదర్శనలు నిర్వహించవలసిన అవసరాలని కమ్యూనిస్టుపార్టీ, సోషలిస్టు పార్టీ, మార్క్సిస్టుపార్టీ, యస్. యు సి ప్రతి విధులు నిర్ణయించాయి.

ఏప్రిల్ 17 వ తేదీన వారు సమావేశమై పై విధంగా నిర్ణయించారు

ఢిల్లీ సమావేశం దృష్టికి వచ్చిన తర్వాత కాంగ్రెస్ అధ్యక్షులికోసారి రైల్వేమంత్రి మిశ్రాతో కూడా చర్చించారు, శ్రీ మిశ్రాతో శ్రీశంకర్ దయాళ్‌శర్మ కూడా ఉన్నారు.

వాయతత్వ మార్పుపై విజ్ఞప్తి

రాష్ట్రం, పార్టీ ప్రయోజనాల దృష్ట్యా నాయకత్వంలో మార్పు జరగాలని బీహార్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సభ్యులు బహిరంగంగా కోరారు.

పాట్నాలో శ్రీ నవల్ కిశోర్ సిన్హా, జయప్రకాష్‌నారాయణ్ నుండర్ పాశ్వన్, దేవనాథాశాహా రాజేంద్రనారాయణ్ లు ఒక ప్రకటన చేస్తూ శ్రీ అబ్దుల్ గఫూర్ బర్తరఫ్ కంగా వచ్చినుండి పైదొంగలనిలేక్కలుంటే పార్టీ విశ్వాసాన్ని పొందాలని డిమాండ్ చేశారు.

రాజ్యసభ ఉపాధ్యక్షునిఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

రాజ్యసభ నూతన ఉపాధ్యక్షుడిని ఏప్రిల్ 26 వ తేదీన ఎన్నుకుంటుంది.

ఎన్నికకు నిర్వహించవలసిన ప్రతిపాదించే ఆఖరు తేదీ ఏప్రిల్ 26.

తెనాలి మహాసభకు కూరగాయులవిరాళం

రేపేంద్రపాడు, ఏప్రిల్ 24

తెనాలిలో జరిగే అఖిలభారత వ్యవసాయ కార్మిక మహాసభకు అవసరమైన కూరగాయలు, తదితరమైన వాటిని యివ్వాలని రేపేంద్రపాడులో యీ రోజు జరిగిన ఎరియా కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీ సమావేశంలో నిర్ణయించారు.

పెద్దవడ్లపూడి గ్రామం నుండి 10బస్తాల వంకాయలు, 4 బస్తాల దొండకాయలు, 2 బస్తాల బిక్కుదురుకాయలు, 100 మామిడి కాయలు, 25 శేర్ల పెరుగు, 5 బస్తాల బియ్యం, నూతక్కి గ్రామంనుండి 5 బస్తాల వంకాయలు, 4 గంపల టమాటాలు, చిన్న వడ్లపూడి నుండి 2 బస్తాల వంకాయలు, 2 గంపల టమాటాలు, రేపేంద్రపాడునుండి 4 గేలల అరటికాయలు: 5 బస్తాల బెల్లం యివ్వటం జరుగుతుందని సమావేశంలో ప్రకటించారు.

ఆకునూరులో రంగారావుపై దాడి

పుయ్యూరు, ఏప్రిల్ 23

పుయ్యూరు శాసనసభ నియోజక వర్గం నుండి పోటీ చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ రంగారావుపై గత రాత్రి ఆకునూరులో కొందరు దాడి చేశారని యిక్కడి పోలీసు వర్గాలు తెలిపాయి

"లాంగుబాటుకాదు సర్దుబాటు"

గోధుమ టోకు వ్యాపారం స్వాధీనం

స్వస్తికి మంత్రి గణేష్ సమర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

గోధుమ టోకు వ్యాపారం స్వాధీనానికి స్వస్తి చెప్పడమంటే వ్యాపారులకు లొంగుబాటు కాదనీ, "పరిస్థితిలో వచ్చిన కొన్ని వాస్తవికతం" పరిశీలించి విధానంలో జరిగిన "సర్దుబాటు" అనీ అధికారిక స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

గోధుమ టోకు వ్యాపారం విషయంలో ప్రభుత్వం తూర్పారుమను లొంగిపోయిందని శ్రీ రూపేష్, శ్రీ మాత్యూ మరియు సీపీఐ సభ్యులు ప్రకటించారు.

ప్రభుత్వ సంపూర్ణ వ్యవస్థ తన స్వంత ఏజన్సీలద్వారా వ్యాపారులపై లేవీ ద్వారా పార్యమైనంత ధాన్య సేకరణ జరపగలదన్నారు.

ఆహార ధాన్యాలు, పారిశ్రామిక ముడి సరుకుల ధరల నిర్ణయంలో ప్రభుత్వవివానం వల్ల వివిధయజమానులకు అన్యాయం జరుగుతోందని ప్రతిపక్షాలు, కాంగ్రెస్ సభ్యులు విమర్శించారు.

ప్రభుత్వ సంపూర్ణ విధానాన్ని విరోధించాలని తాను భావించడం లేదని మంత్రి అన్నారు. ఆహారధాన్యాలు ఇతర వంటల ధరల నిర్ణయంలో వ్యవసాయ ధరల కమిషన్‌వంటి నిపుణుల సంస్థల సిఫార్సులను ప్రభుత్వం మార్గదర్శకంగా తీసుకుంటోందన్నారు.

ప్రభుత్వ విధానాన్ని శ్రీ రాజ్‌నారాయణ్ (ఎస్. ఎస్. పి.) తీవ్రంగా విమర్శిస్తున్నప్పుడు కాంగ్రెసు సభ్యులనేక మంది అభ్యంతరాలు తెలిపారు.

అద్వానీ విజ్ఞప్తి

ఆగస్టులో రాష్ట్రపతి ఎన్నికకు ముందే గుజరాత్ శాసన సభకు ఎన్నికలు జరిపేందుకు వీలుగా నియోజక వర్గాలను పరిమితం చేయడం ప్రారంభించాలని జనసంఘసభ్యుడు శ్రీ ఎల్. కె. అద్వానీ నేడు రాజ్యసభలో కోరారు

గుజరాత్ శాసనసభ రద్దువల్ల ఎంకోరర్ కాలేజి అనంతరిగా ఉండే రాష్ట్రపతి ఎన్నిక జరపడం సాధ్యంకాదన్నారు. రాష్ట్రపతి ఎన్నికను వాయిదా వేస్తే అది రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్లవుతుందని చెప్పారు. రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ప్రభుత్వం పార్లమెంట్‌లో సంప్రదించాలని సూచించారు

నెవిన్ రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

భారతదేశంలో నాలుగు రోజులు పర్యటించేందుకు నేడిక్కడకు వచ్చిన బర్మా ప్రధాన మంత్రి జనరల్ నెవిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో వెల్కం లభించింది.

పాలనిమాన్యాక్యంలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, మంత్రివర్గ సభ్యులు, దౌత్యాధికారులు స్వాగతం చెప్పారు

ఇస్లామాబాద్‌నుండి నెవిన్ ప్రయాణం చేస్తున్న విమానం పాలంలో దిగినవెంటనే 21 గన్ సాల్యూట్ యివ్వబడింది. పై కనంగా నాన్ని స్వీకరించిన వెంటనే జనరల్ నెవిన్ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరితో కలసి రాష్ట్రపతి భవన్‌కు వెళ్ళారు.

చర్చలు ప్రారంభం

ఇక్కడకు వచ్చిన వెంటనే జనరల్ నెవిన్ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకుని 15 నిముషాలు చర్చించారు

ఆ తర్వాత ప్రధాని శ్రీమతి గాంధీతో 45 నిముషాలపాటు నెవిన్‌తో చర్చలు జరిపారు.

ఉపఖండంలో పరిణామాలు, ద్విపక్ష సంబంధాలపై అభిప్రాయాలను తెలియచేసుకున్నట్లు తెలుస్తున్నది.

రైతులకువ్యవసాయావసర వస్తువుల సరఫరా

లోక్‌సభలో పలువురి సభ్యుల డిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

వ్యవసాయ ఉత్పత్తిని పెంపుచేసేందుకు వీలుగా రైతులకు అత్యవసర వస్తువులను, వ్యవసాయావసర వస్తువులను (ఎరువులు) సరఫరా చేయాలని నేడు లోక్‌సభలో పలువురు సభ్యులు డిమాండ్ చేశారు.

వ్యవసాయ సంబంధిత అభివృద్ధి పనులు తిరిగి కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కూడా వారు పై విధంగా కోరారు.

నూనె గింజల విధానం విఫలమవటం కాదిమోనన్న అనుమానాన్ని కాంగ్రెస్ సభ్యులు శ్రీ కనాడ్‌సింగ్ వ్యక్తంచేశారు. 50 శాతం ధాన్యాన్ని లోకు వ్యాపారులు అమ్మటాన్ని అనుమతించడంకు బదులుగా రైతులకే అమ్ముకునే అవకాశం కల్పించాలన్నారు. వ్యవసాయ రంగంలో సమగ్ర దళారీలను నిర్మూలించాలని ఆయనకోరారు.

రైతులకు వ్యవసాయావసర వస్తువులను సరఫరా చేసేందుకు యు. పి. ప్రభుత్వం చేపట్టిన పథకాన్ని బ్యాంకులు వ్యతిరేకించటాన్ని శ్రీ రామచంద్రవికల్ (కాం) విమర్శించారు

వ్యవసాయదారులు బాగ్యవంతులయ్యారని చెప్పటం సరికాదని. ఎక్కువమంది రైతులు అప్పులతో సతమతమవుతున్నారని శ్రీ ముక్కాలాశెట్టి (కాం) అన్నారు.

భూములను సమానంగా పంపిణీచేసి విలాస వస్తువుల ఉత్పత్తిని నిషేధించాలని శ్రీ స్వామి (ప్రత్యేనం (కాం) కోరారు. పార్లమెంట్ సభ్యులు, లెజిస్లేచర్లు గ్రామాలకు వెళ్ళి వ్యవసాయ పనులలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఆహార ఉత్పత్తికి సంబంధించినంతవరకు అందజేసిన లెక్కలు తప్పుడు లోనవట్టంచేసినా వున్నవని శ్రీ కె. పి. హల్దార్ (మా) అన్నారు తలసరి ఆహారధాన్యాల వినియోగంపడిపోతూవుందని ఆయనన్నారు.

వచ్చిన వెంగళరావు ఆహార పరిస్థితిని ప్రస్తావిస్తూ, గ్రామీణ ప్రాంతాలలో పంపిణీ యంత్రాంగం పూర్తిగా మాలిపోయిందని, పరిణామంగా ఆకలి చావులు సంభవిస్తున్నాయని శ్రీ హల్దార్ చెప్పారు

వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందేట్లు చూడాలని శ్రీ వి. ఆర్. మహాజన్ (కాం) కోరారు.

ప్రణాళిక అమలులో సంవాయితీల సహకారాన్ని రాష్ట్రాలు పొందే విధంగా రాజ్యాంగాన్ని సవరించాలని శ్రీ వి. యస్. భార్గవా (కాం) కోరారు.

వినియోగ వస్తువులలో పెద్దఎత్తున జరుగుతున్న కల్తీని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని శ్రీ లాల్జిభాయ్ (జన) కోరారు.

ఆర్థికసహాయం

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, ఏప్రిల్ 23

రాష్ట్ర ప్రభుత్వము నియమించిన ఇన్క్వైరీ కమిటీ సిఫారసుల కనుగుణంగా పెద కాకానిలో గల హామలతా టెక్స్‌టైల్ మిల్లులో వేతనాల పెంపుదలపై నెలకొన్న సంక్షోభం, యజమానులు, కార్మిక సంఘం మధ్య కుదిరినది. 1973 డిశంబరు అయిదో ఈ మిల్లులో గంటకు పనివేతనం నెం 14 రు. 245/- నుండి రు. 270 లకు 1974 జనవరి ఒకటి నుండి యివ్వబడునూ, అనగా మద్రాసు జీవన వ్యయ సూచికననుసరించి, 840 పాయింట్లకు మించిన ప్రతి పాయింటుకు నెడి స్తున్న 19 పైసలనుండి 22 పైసలకు పెంచుటకునూ, తర్వాత ప్రతి సంవత్సరము మరుగా పాయింటుకు ఒక పైన చొప్పున పెంచుతూ 4 సంవత్సరములు అనగా 1978 జనవరి ఒకటి నాటికి పాయింటుకు 26 పైసలు యివ్వబడునూ యీ ఒప్పందం చేసుకోబడినది.

ఈనాడున్న పరిమితమైన ప్రకారమే క్రింది విధముగా అయా సంవత్సరములలో వేతనములు పెరుగును . ఇవి కనువు భత్యంలో పెరుగును.

1974లో రు 18 నెలకు రు. 23/-పైగాను
1975 లో " " రు. 35/- లు "
1976 లో " " రు. 45/- లు "
1977 లో " " రు. 55/- లు "
1978 లో " " రు. 65/- లు "

వేతన కమిటీ సిఫారసుల ప్రకారము పెరగవలసిన వేతనములకు కనువుభత్యం లోనే జీవనవ్యయ సూచి కనుగుణంగా పాయింటు రేటు పెంచుటకు ఇచ్చిన అక్షరాలా అమలుజరపబడినది. నందిగ శేషయ్య, తదితర స్థానిక సమస్యలను మరోసారి సమీక్షిస్తే తర్వాతి నిర్ణయించు కోవలసిన ఈ ఒప్పందంలో పేర్కొనబడినది.

